# నేనే మధ్యవర్తిత్వం చేశా..

- ట్రంప్ నోట మళ్లీ అదే మాట

**ఖతార్ :** భారత్ – పాకిస్తాన్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేసి కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి చెప్పారు. గురువారం ఖతార్‌లోని సైనిక స్థావరంలో అమెరికా దళాలతో ట్రంప్ మాట్లాడుతూ అమెరికా దౌత్యపరంగా జోక్యం చేసుకునే ముందు భారత్ – పాకిస్తాన్ మధ్య పరిస్థితి ప్రమాదకరమైన స్థాయికి చేరుకుందని అన్నారు. 'నేను అలా చేశానని చెప్పుకోదలచుకోలేదు. కానీ, గతవారం భారత్ – పాకిస్తాన్ మధ్య సమస్యను పరిష్కరించడానికి నేను ఖచ్చితంగా సహాయం చేశాను' అని ట్రంప్ తెలిపారు. యుద్ధానికి బదులుగా వాణిజ్యం చేద్దామని ఇరు దేశాలకు చెప్పానని, ఇరు దేశాలతో వాణిజ్యం గురించి మాట్లాడానని తెలిపారు. తన మాటలకు భారత్, పాకిస్తాన్ సంతోషంగా ఉన్నాయని, ప్రస్తుతం ఇరుదేశాల మధ్య పరిస్థితి స్థిరంగా ఉందని ట్రంప్ చెప్పారు.

**ఆపిల్ ఐ ఫోన్ల తయారీపై ట్రంప్ అక్కసు సామర్థ్యాన్ని పెంచవద్దని సిఇఒకు ఆదేశం**

భారత్‌లో ఆపిల్ కంపెనీ కార్యకలాపాల విస్తరణపై కూడా ట్రంప్ అక్కసు వెళ్లగక్కారు. ఇండియాలో ఐఫోన్ల తయారీ సామర్థ్యాన్ని పెంచకూడదని ఆ కంపెనీ సిఇఒ టిమ్ కుక్‌ను ఆదేశించారు. తాను చెబితేనే భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగిందని ట్రంప్ పునరుద్ఘాటించారు. కాల్పులు నిలిపివేయకుంటే రెండు దేశాలతో వాణిజ్యాన్ని నిలిపివేస్తామని హెచ్చరించామన్నారు. దీంతో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని చెప్పారు.

## ఇరాన్‌పై ఒత్తిడి కొనసాగిస్తున్న ట్రంప్

**దోహా :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై ఒత్తిడిని కొనసాగిస్తున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్య ప్రతిష్టంభనకు రెండు పరిష్కారాలు మాత్రమే వున్నాయని, అవి–అణు కార్యక్రమంపై ఒప్పందం కుదుర్చుకోవడం లేదా వైమానిక వాడులు ఎదుర్కొనడం ఈ రెండేనని చెప్పారు. కతార్‌లో వాణిజ్య నేతలతో మాట్లాడుతూ ట్రంప్, ఇరాన్ సమస్యను క్రూరమైన పద్ధతిలో కాకుండా తెలివైన పద్ధతిలో పరిష్కరించాలని భావిస్తున్నామని చెప్పారు. తెలివిగా వ్యవహరించడమా లేక క్రూరంగా వ్యవహరించడమా ఈ రెండే మన ముందున్న ప్రత్యామ్నాయాలని చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమంపై దౌత్య ఒప్పందం కుదుర్చుకోవాలని కతార్ అమీర్ షేక్ తమిన్ బిన్ హమద్ కూడా బాగా యత్నిషి చేస్తున్నారని, ఈ విషయంలో ఆయన నిజంగా పోరాడుతున్నారని, అందుకు ఇరాన్ కృతజ్ఞతలు చెప్పాలని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాశక్తి-విజయవాడ**

తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్‌పూర్ గ్రామంలో ఉన్న స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో వివిధ కోర్సులకు నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు ఆ సంస్థ డైరెక్టర్ పిఎస్ఎస్ లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేధా ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమం ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రీషియన్ (డొమెస్టిక్) సోలార్ సిస్టమ్ ఇన్‌స్టలేషన్ సర్వీసు, కంప్యూటర్ హార్డ్‌వేర్ అండ్ సెల్‌ఫోన్ ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేరు, సిసిటివి టెక్నీషియన్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, క్విల్ట్ బ్యాగ్స్ మేకింగ్ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నారని తెలిపరు. ఇందుకు అర్హత గల అభ్యర్థులు ఈ నెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు నేరుగా హాజరుకావాలని తెలిపారు. ఆరు నెలల కోర్సు కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఐటిఐ, పదో తరగతి, ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులై, 18–25 సంవత్సరాల వయస్సు ఉన్న అభ్యర్థులు అయి ఉండాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9133908000, 9133908111, 9133908222, 9948466111 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ట్రంప్‌నకు దాసోహం

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లింగ్ చేస్తున్నాయి. తాజాగా ట్రంప్ వ్యాఖ్యలతో ఆపిల్ కంపెనీ భారత్‌లో పెట్టుబడులను నిలిపివేయనుంద ని స్పష్టమవుతోంది. ఇది ఎలక్ట్రానిక్స్‌లో రంగంలో మరిన్ని విదేశీ పెట్టుబడులకు విఘాతం కల్పించనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజా పరిణామాలతో ట్రంప్ విధానాలకు మోడీ దాసోహమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారత్‌పై అమెరికా ఆంక్షలు, షరతులపై ప్రధాని నరేంద్ర మోడీ ఒక్క మాట కూడా వ్యతిరేకంగా మాట్లాడకపోవడం ఆందోళనకర అంశం.

**నేడు వాషింగ్టన్‌కు భారత బృందం**

అమెరికాతో వాణిజ్య చర్చలు జరపడానికి భారత్ సన్నద్ధమవుతోన్న వేళ ట్రంప్ వ్యాఖ్యలు బెదిరింపు ధోరణిని ప్రదర్శిస్తున్నాయని స్పష్టమవుతోంది. వాణిజ్య చర్చల కోసం భారత ఉన్నతాధికారుల బృందం ఈ నెల 16న వాషింగ్టన్‌కు చేరుకోనుంది. ఈ నెల 17 నుంచి 20 వరకు జరగనున్న ఈ చర్చలకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నాయకత్వం వహించనున్నారు. అమెరికా పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్‌తో, వాణిజ్య శాఖ కార్యదర్శి హోవార్డ్ లూట్నిక్‌తో చర్చలు జరపనున్నారు. డొనాల్డ్ ట్రంప్ చెప్పిన విధంగా భారత్ జీరో టారిఫ్‌లకు అంగీకరిస్తే.. అమెరికా ఉత్పత్తులు భారత మార్కెట్‌ను ఆక్రమించనున్నాయి. ఇక్కడి అనేక రంగాల కంపెనీలు మూత పడే ప్రమాదం ఉంది. దీంతో ఉపాధి కల్పన, ప్రజల ఆదాయాలు దెబ్బతిననున్నాయి.

# సుప్రీం తీర్పును తారుమారు చేసేలా ప్రశ్నలు

- తమిళనాడు సిఎం స్టాలిన్



**చెన్నై :** సుప్రీంకోర్టు ఇప్పటికే వెలువరించిన తీర్పును తారుమారు చేసేలా ఉన్న రాష్ట్రపతి ప్రశ్నలకు తీవ్రంగా ఖండిస్తున్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తెలిపారు. సోషల్ మీడియాలో ఈ అంశంపై ఆయన స్పందించారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి బిజెపి చెప్పినట్టు వ్యవహరించారనే వాస్తవాన్ని ఈ ప్రయత్నం స్పష్టంగా వెల్లడిస్తుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ముర్ము ప్రశ్నించడం ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాన్ని బలహీనపరిచే ప్రయత్నమని, సుప్రీంకోర్టు అధికారాన్ని ఇది సవాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు చర్య తీసుకోవడానికి సమయ పరిమితులను నిర్ణయించడంపై లేవనెత్తిన అభ్యంతరాలను స్టాలిన్ ప్రశ్నించారు. "గవర్నర్లకు సమయ పరిమితులను నిర్ణయించడానికి అభ్యంతరం ఎందుకు ఉండాలి? బిల్లు ఆమోదంలో నిరవధిక జాప్యాలను అనుమతించడం ద్వారా బిజెపి తన గవర్నర్ల అడ్డంకిని చట్టబద్ధం చేయాలని చూస్తుందా? కేంద్ర ప్రభుత్వం బిజెపియేతర రాష్ట్ర శాసనసభలను స్తంభింపజేయాలని అనుకుంటుందా?" అని ప్రశ్నించారు.

"రాష్ట్ర శాసనసభలను నిర్వీర్యం చేయాలనే బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ దుష్ట ఉద్దేశాన్ని ముర్ము ప్రశ్నలు వెల్లడిస్తున్నాయి. అందువల్ల ఇది రాష్ట్ర స్వయంప్రతిపత్తికి ముప్పును కలిగిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని రక్షించడానికి చట్టపరమైన పోరాటంలో చేరాలని అన్ని బిజెపియేతర రాష్ట్రాలు, పార్టీ నాయకులను కోరుతున్నాను. మన శక్తి మేరకు పోరాడుదాం. తమిళనాడు పోరాడుతుంది. తమిళనాడు గెలుస్తుంది!" అంటూ స్టాలిన్ పోస్ట్ చేశారు.

## 20న వక్ఫ్ సవరణలపైనే విచారణ

- జస్టిస్ గవాయ్ బెంచ్ నిర్ణయం

**న్యూఢిల్లీ :** వక్ఫ్ (సవరణ) చట్టం, 2025 నిబంధనల అమలుపై స్టే విధిస్తూ జారీ చేసిన తాత్కాలిక ఆదేశాలకు అనుకూలంగా, వ్యతిరేకంగా చేసే వాదనలను మే 20వ తేదీన మొత్తంగా వినాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసిలతో కూడిన ధర్మాసనం నిర్ణయించింది. ఈ కేసు వాయిదా పడకుండా వుండేలా చూసేందుకు గానూ ముందస్తుగానే తమ వాదనలు, వివరాలతో సమగ్రంగా నోట్ సిద్ధం చేసుకుని అందజేయాల్సిందిగా ప్రధాన న్యాయమూర్తి గవాయ్ న్యాయవాదులను కోరారు. మంగళవారం (20వ తేదీ)నాడు మరే ఇతర అంశాలను విచారణకు చేపట్టబోమని ఆయన న్యాయవాదులనుద్దేశించి అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే గవాయ్ బెంచ్ ముందుకు వక్ఫ్ చట్టం సవాలు చేసిన అంశం వచ్చింది. ఈ కేసు పత్రాలను అధ్యయనం చేయడానికి బెంచ్‌కు తగినంత సమయం ఇస్తూ వచ్చే వారానికి విచారణను పెట్టుకోవాల్సిందిగా ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, పిటిషనర్ల తరపున వాదనలు వినిపించే సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ సూచించారు. ఈ కేసు ఈ నెల 5న అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ముందుకు చివరిసారిగా విచారణకు వచ్చింది. ఈ కేసు విచారణను కొనసాగించడానికి జస్టిస్ ఖన్నా తిరస్కరించారు. తాను 13న పదవీ విరమణ చేస్తున్నందున తనకు సమయం తక్కువగా వుందంటూ విచారణకు సిద్ధపడలేదు. ఈ నెల 15న తదుపరి విచారణకు వాయిదా వేశారు. వక్ఫ్ చట్టానికి చేసిన సవరణల అమలుపై స్టే విధిస్తూ ఇచ్చిన తాత్కాలిక ఆదేశాలపై ఇరు పక్షాల వాదనలను విచారించాల్సి వుంది. సమయాభావం వల్ల వాయిదా వేశారు. ఇప్పటివరకు ఈ కేసులో వందకు పైగా పిటిషన్లు దాఖలయ్యాయి. ఇంకా చాలా వస్తున్నాయి. పిటిషన్లు, కోర్టులో పదేపదే వాదనలు నివారించేందుకు సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించింది.

## అణగారిన వర్గాలకు భయపడే కులగణనకు ప్రధాని అంగీకారం

- రాహుల్ గాంధీ



**దర్భంగా:** దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోడీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరపున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బీహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బీహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ గేటు బయటే నా కారును నిలిపివేశారు. బీహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోడీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోడీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసు" అని అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రయివేటు కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం పోరాటం

- మోడీని సాగనంపేందుకు యువత నడుం బిగించాలి
- ఎఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలో డి.రాజా, కె.నారాయణ

**ప్రజాశక్తి - తిరుపతి సిటీ**



బహిరంగసభలో అభివాదం చేస్తున్న నేతలు

ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం పోరాటానికి యువతను సమాయత్తం చేయాలని, రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్న మోడీని సాగనంపేందుకు యువత నడుం బిగించాలని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ పిలుపునిచ్చారు. తిరుపతి వేదికగా ఎఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు గురువారం ప్రారంభమయ్యాయి. తిరుపతి ఇందిరా మైదానంలో ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులు సికిందర్‌సింగ్ మహేశ్వరి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. రాజా మాట్లాడుతూ..ఉపాధి హక్కును ప్రాథమిక హక్కుగా చేర్చాలని డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి కోసం వేలాదిమంది నిరుద్యోగ యువత ఆందోళనలు చేస్తున్నప్పటికీ నరేంద్ర మోడీకి చీమకుట్టినట్టు కూడాలేదని విమర్శించారు. భగత్ సింగ్ జాబ్ గ్యారంటీ యాక్ట్‌ను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 'సేవ్ ఇండియా చేంజ్ ఇండియా' పేరుతో దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని అందులో ఎఐవైఎఫ్ అగ్రభాగాన నిలవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థగా నడవాలని, రాజకీయాల కతీతంగా ఉండాలని సూచించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ.. న్యాయ వ్యవస్థను కూడా శాసించే స్థాయికి రాష్ట్రపతి వచ్చారంటే బిజెపి విధానాలు ఏ స్థాయికి చేరాయో గుర్తించాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని, మత సామరస్యాన్ని కాపాడుకోవాలంటే యువత ముందుకొచ్చి పేద, బడుగు బలహీన తరగతుల తరపున పోరాడాలని కోరారు. రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్ మాట్లా డుతూ... మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తూ బిజెపి మత విద్వేషాలను రెచ్చగొడు తోందన్నారు. సికిందర్‌సింగ్ మహేశ్వరి మాట్లా డుతూ.. నాలుగురోజులపాటు తిరుపతి వేదికగా మహాసభలు జరుగుతాయన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమల రామన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్‌రెడ్డి, జీ.ఈశ్వరయ్య పాల్గొన్నారు.

**దక్షిణాసియా దేశాలపై ట్రంప్ పెత్తనమేంటి?**

'దక్షిణాసియా దేశాలపై ట్రంప్ పెత్తనమేంటి?' అని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ప్రశ్నించారు. ట్రంప్‌నకు భారత ప్రధాని తలొగ్గి వ్యవహరించడాన్ని తప్పుబట్టారు. తిరుపతి సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పాకిస్తాన్ నుంచి వచ్చిన ఉగ్రమూకలు అమాయక ప్రజలను చంపడం అత్యంత హేయమైన చర్యన్నారు. అలాంటి ఉగ్రవాదాన్ని సమూలంగా రూపుమాపేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు. ఉగ్రవాదులను తుదముట్టించే క్రమంలో భారత్, పాక్‌లు ప్రకటించకముందే అమెరికా అధ్యక్షులు కాల్పుల విరమణపై స్పందించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పెహల్గాం ఘటనపై పూర్తిస్థాయిలో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ జాతీయ మహాసభల సందర్భంగా తిరుపతి నగరంలో పెరియార్ సిద్ధాంతంతో కూడిన చిత్రపటాలను పోలీసులు తొలగించడం శోచనీయమన్నారు. ద్రవిడ ఉద్యమానికి, సామాజిక న్యాయం కోసం పెరియార్ చేసిన పోరాటం చంద్రబాబుకు బాగా తెలుసునని ఈ విషయమై తక్షణమే స్పందించాలని కోరారు.

## కాలపరిమితి విధించవచ్చా?

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టికల్ 361 అవరోధంగా ఉన్నదా? రాజ్యాంగపరంగా కాలపరిమితి ఏదీ సూచించనప్పుడు, గవర్నర్ ఏ విధంగా అధికారాలను ఉపయోగించుకోవాలో నిర్దేశించనప్పుడు ఆర్టికల్ 200 ప్రకారం ఉన్న అన్ని అధికారాలను ఉపయోగించుకోవడానికి న్యాయపరమైన ఆదేశాల ద్వారా కాలక్రమాలను విధించవచ్చా, అధికారాలను ఎలా ఉపయోగించుకోవాలో నిర్దేశించవచ్చా?

**రాష్ట్రపతి ఏం చేయాలి?**

రాజ్యాంగంలోని 201వ అధికరణ కింద రాష్ట్రపతి రాజ్యాంగపరమైన విచక్షణను ఉపయోగిం చడం న్యాయబద్ధమేనా? రాజ్యాంగపరంగా కాలక్రమాన్ని సూచించనప్పుడు, రాష్ట్రపతి ఏ విధంగా అధికారాలను ఉపయోగించుకోవాలో నిర్దేశించన ప్పుడు ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి తన విచక్షణను ప్రదర్శించి న్యాయపరమైన ఆదేశాల ద్వారా కాల క్రమాలను విధించవచ్చా, అధికారాలను ఉపయోగిం చుకోవచ్చా? రాష్ట్రపతి ఆమోదం కోసం గవర్నర్ బిల్లును తన వద్ద అట్టే పెట్టుకున్నప్పుడు లేదా ఇతర కారణాలతో అట్టే పెట్టుకున్నప్పుడు ఆర్టికల్ 143లో పేర్కొన్న విధంగా రాష్ట్రపతి సుప్రీంకోర్టు అనుమతిని, అభిప్రాయాన్ని తీసుకోవాలా? ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్, ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి తీసుకునే నిర్ణయాలు చట్టానికి ముందు అమలులోకి వచ్చిన దశలో న్యాయబద్ధమేనా, బిల్లు చట్టంగా మారడానికి ముందు దానిలోని అంశాలపై కోర్టులు న్యాయపరమైన తీర్పులు ఇవ్వవచ్చా?

**న్యాయస్థానాల కర్తవ్యం ఏమిటి?**

రాజ్యాంగపరంగా రాష్ట్రపతి లేదా గవర్నర్‌కు ఉన్న అధికారాలను, వారు జారీ చేసే ఆదేశాలను రాజ్యాంగంలోని 142వ అధికరణ కింద మార్చవచ్చా? రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టాన్ని ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా అమలు చేయవచ్చా? రాజ్యాంగంలోని ఆర్టికల్ 145 (3)లోని నిబంధన ప్రకారం... న్యాయస్థానంలోని ఏ బెంచ్ అయినా తన ముందుకు వచ్చిన కేసులో రాజ్యాంగ వివరణలకు సంబంధించిన చట్టపరమైన ప్రశ్నలు ఉన్నాయా? లేదా? అనే విషయాన్ని ముందుగా నిర్ణయించడం, దానిని కనీసం ఐదుగురు సభ్యుల బెంచ్‌కు నివేదించడం తప్పనిసరి కాదా? కోర్టు వ్యవస్థ చట్టపరమైన అంశాలను ఏ విధంగా పరిష్కరించాలనే విషయంపై నియమ నిబంధనలు ఉన్నాయి. ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు అధికారాలు ఆ నియమ నిబంధనలకే పరిమితమవుతాయా? లేక వాటికి విరుద్ధంగా ఆదేశాలు జారీ చేస్తాయా? ఆర్టికల్ 131 కింద వేసే వ్యాజ్యం ద్వారా మినహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టుకు ఉన్న మరే ఇతర అధికార పరిధిని రాజ్యాంగం నిషేధిస్తుందా?' అని రాష్ట్రపతి ప్రశ్నించారు.

## 20 నుంచి సమైక్యతా యాత్రలు

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత నిలదొక్కుకుంటుందని ప్రజలు, కార్మికుల్లో ఉన్న ఆశలు నేడు సన్నగిల్లుపోతున్నాయని తెలిపారు. 2025లో ప్యాకేజీ ఇచ్చి 2026లో ప్లాంట్‌ను మూసెయ్యడానికి పథకం వేశారని తాజాగా ప్లాంట్‌లో చేపడుతున్న నిర్బంధ చర్యలు స్పష్టం చేస్తున్నాయన్నారు. కార్మికులను నిత్యం వేధిస్తూ ఎలా వంద శాతం ఉత్పత్తిని యాజమాన్యం సాధిస్తుందని ప్రశ్నించారు. ఈ నెల 13న మధ్యాహ్న భోజన సమయంలో ప్లాంట్‌లో మీటింగు పెట్టుకుంటే ఏడుగురు కార్మికులకు షోకాజ్ నోటీసులు ఇచ్చి, నలుగురిని సస్పెండ్ చేశారని, ఇది తీవ్రమైన చర్యని పేర్కొన్నారు. తక్షణమే నిర్బంధ చర్యలు ఆపి పూర్తిస్థాయి ఉత్పత్తి జరిగేలా యూనియన్లతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

ఆపరేషన్ సిందూర్ తరువాత దేశాన్ని మోడీ నడుపుతున్నారా ? ట్రంప్ నడుపుతున్నారా ? అన్న చర్చ ప్రజల్లో జరుగుతోందని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. ప్రతి అంశాన్నీ ట్రంప్ ప్రకటిస్తున్నారని అన్నారు. 16, 17, 18 తేదీల్లో తిరంగ యాత్రలను కూటమి పార్టీలు చేస్తాయంటున్నాయని, జాతీయ జెండాను మోసే హక్కు ఈ పార్టీలకుందా ? అని ప్రశ్నించారు. తెలుగుదేశం లౌకిక పార్టీగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, జాతీయ స్థాయిలో బిజెపి పిలుపు ఇస్తే టిడిపి కలవడమేమిటి ? బిజెపిలో టిడిపిని విలీనం చేసేస్తారా ? అని ఆగ్రహించారు. జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా మన సార్వభౌమత్వాన్ని అమెరికాకు బిజెపి తాకట్టు పెట్టిందన్నారు.

**పవన్ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం.**

దేశ సైన్యానికి మతం లేదని దేశ రక్షణ శాఖ ప్రకటన చేస్తే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దాన్ని పక్కనపెట్టి హిందువులపై దాడి జరిగిందంటూ.. ముస్లిం, క్రిస్టియన్‌ల పేరుచెప్పి విడగొట్టేలా వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. దేశమంతా ఒక్కటిగా ఉండాలని ప్రజలు కోరుతుంటే దేశ సమైక్యతను బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులతో జతకూడి పవన్ బలహీనం చేస్తున్నారని అన్నారు.

IDBI BANK
CIN: L65190MH2004GOI148838
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, ఆర్‌బిజి, మహావీర్ హౌస్, బషీర్‌బాగ్ స్క్వేర్, హైదరాబాద్-500029

**షోకాజ్ నోటీసు**
ఎంవిఆర్ ట్రాన్స్‌పోర్ట్స్
డి.నెం. 8-4-17, మెయిన్ రోడ్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534350.

వాణిజ్య బ్యాంకులచే తప్పుడు వర్గీకరణ మరియు రిపోర్టింగ్ ఆధారంగా ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్స్ ప్రకారం మోసపూరితంగా వర్గీకరించినందుకు ప్రొసీడింగ్స్‌ను మరియు జూలై 01, 2016 ('మాస్టర్ డైరెక్షన్స్') తేదీ గల ఎఫ్ఐలు ఎంపిక చేసినందుకు ప్రొసీడింగ్స్‌ను చేపట్టబడినదని దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. దిగువ వ్యక్తులకు బ్యాంకుచే జారీ చేయబడిన షోకాజు నోటీసు బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది.

| పేరు | చిరునామా | హోదా (రుణగ్రహీత/ ప్రమోటర్/డైరెక్టర్/భాగస్వామి/ ప్రొప్రైటర్/సహచరుడు మొ॥గు॥ |
|---|---|---|
| ఎంవిఆర్ ట్రాన్స్‌పోర్ట్స్ | డి.నెం. 8-4-17, మెయిన్ రోడ్, కొవ్వూర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534350. | రుణగ్రహీత |
| శ్రీమతి మల్లిన శ్రీదేవి భర్త శ్రీ మల్లిన వెంకట శ్రీహరి రావ్ | డి.నెం. 8-4-17, మెయిన్ రోడ్, కొవ్వూర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534350. | ఎంవిఆర్ ట్రాన్స్‌పోర్ట్ యొక్క యజమాని |
| శ్రీ మల్లిన సత్యనారాయణ తండ్రి మల్లిన వెంకట్ రావ్ | డి.నెం. 5-3-18, మెరక వీధి స్ట్రీట్, కొవ్వూర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534350 | తనఖాదారు/ హామీదారు |
| శ్రీ మల్లిన వెంకట శ్రీహరి రావ్ తండ్రి మల్లిన సత్యనారాయణ రావు | డి.నెం. 5-3-18, మెరక వీధి స్ట్రీట్, కొవ్వూర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534350 | హామీదారు |
| శ్రీమతి లక్ష్మీ తులసి భర్త సత్యనారాయణ రావు | డి.నెం. 5-3-18, మెరక వీధి స్ట్రీట్, కొవ్వూర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534350 | తనఖాదారు/ హామీదారు |

పైన పేర్కొన్న వ్యక్తులు, వారు కోరుకుంటే, (ఎ) షోకాజు నోటీసు కాపీని స్వయంగా లేదా గుర్తింపు రుజువును దాఖలు చేయడం ద్వారా అధీకృత వ్యక్తిచే పైన తెలిపిన చిరునామాలో గల దిగువ సంతకం దారు నుంచి వెంటనే పొందవచ్చును. (బి) మాస్టర్ డైరెక్షన్స్ నిబంధనల ప్రకారం మోసపూరితంగా తమ పేరును ఎందుకు వర్గీకరించకూడదో మరియు తదుపరి చర్య ఎందుకు తీసుకోరాదో ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుంచి 10 రోజులలోగా కారణం చూపవచ్చును.

డిజిఎం & బ్రాంచ్ హెడ్
బషీర్‌బాగ్ బ్రాంచ్
తేది: 16.05.2025

IDBI BANK
CIN: L65190MH2004GOI148838
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, ఆర్‌బిజి, మహావీర్ హౌస్, బషీర్‌బాగ్ స్క్వేర్, హైదరాబాద్-500029

**షోకాజ్ నోటీసు**
ఆదిలక్ష్మీ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
డి.నెం. 4-350/1, కామనగరువు గ్రా॥, అమలాపురం,తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533213

వాణిజ్య బ్యాంకులచే తప్పుడు వర్గీకరణ మరియు రిపోర్టింగ్ ఆధారంగా ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్స్ ప్రకారం మోసపూరితంగా వర్గీకరించినందుకు ప్రొసీడింగ్స్‌ను మరియు జూలై 01, 2016 ('మాస్టర్ డైరెక్షన్స్') తేదీ గల ఎఫ్ఐలు ఎంపిక చేసినందుకు ప్రొసీడింగ్స్‌ను చేపట్టబడినదని దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. దిగువ వ్యక్తులకు బ్యాంకుచే జారీ చేయబడిన షోకాజు నోటీసు బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది.

| పేరు | చిరునామా | హోదా (రుణగ్రహీత/ ప్రమోటర్/డైరెక్టర్/భాగస్వామి/ ప్రొప్రైటర్/సహచరుడు మొ॥గు॥ |
|---|---|---|
| ఆదిలక్ష్మీ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ | డి.నెం. 4-350/1, కామనగరువు గ్రా॥, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533213. | రుణగ్రహీత |
| శ్రీ ముప్పిడి లక్ష్మణ రావ్ | డి.నెం. 2-433, కామనగరువు గ్రా॥, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533213 | మేనేజింగ్ డైరెక్టర్/ హామీదారు |
| శ్రీ ముప్పిడి వేణు | డి.నెం. 2-433, కామనగరువు గ్రా॥, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533213 | డైరెక్టర్/హామీదారు |
| శ్రీ జగ్గుపల్లి సత్యనారాయణ రావ్ | డి.నెం. 3-176/2, మధురవాడ, చంద్రం పాలెం, వార్డు నెం. 43, విశాఖపట్నం-530041 | తనఖాదారు/హామీదారు |
| శ్రీమతి వల్లికూటి రామతులసి | డి.నెం. 10-1-9/41, ఫ్లాట్ నెం. బి3, ఆకృతి అపార్ట్‌మెంట్స్, సిబిఎం కాంపౌండ్, విశాఖపట్నం-533003 | తనఖాదారు/హామీదారు |
| శ్రీ డిఎస్ఎస్ గజపతి రాజు | డి.నెం. 2-116/4, మిథిలాపురి, వుడా కాలనీ, పాత మధురవాడ, వార్డు నెం. 43, విశాఖపట్నం-530041 | తనఖాదారు/హామీదారు |

పైన పేర్కొన్న వ్యక్తులు, వారు కోరుకుంటే, (ఎ) షోకాజు నోటీసు కాపీని స్వయంగా లేదా గుర్తింపు రుజువును దాఖలు చేయడం ద్వారా అధీకృత వ్యక్తిచే పైన తెలిపిన చిరునామాలో గల దిగువ సంతకం దారు నుంచి వెంటనే పొందవచ్చును. (బి) మాస్టర్ డైరెక్షన్స్ నిబంధనల ప్రకారం మోసపూరితంగా తమ పేరును ఎందుకు వర్గీకరించకూడదో మరియు తదుపరి చర్య ఎందుకు తీసుకోరాదో ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుంచి 10 రోజులలోగా కారణం చూపవచ్చును.

డిజిఎం & బ్రాంచ్ హెడ్
బషీర్‌బాగ్ బ్రాంచ్
తేది: 16.05.2025

JM FINANCIAL
వెబ్‌సైట్: www.jmfinancialarc.com
**జెఎం ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ గుర్తింపు నెంబర్: U67190MH2007PLC74287
రిజిస్టర్డ్ ఆఫీసు: 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠె మార్గ్, ప్రభాదేవి, ముంబయి-400025, సంప్రదించాల్సిన వ్యక్తి: 1) రమణరావు-9849271633, 2) రోహన్ సావంత్-9833143013 3) సింధుజా పిళ్లై- 022-62241676.

**ఇ-వేలం విక్రయ నోటీసు- తదుపరి అమ్మకం**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("సర్ఫేసీ యాక్ట్") యొక్క సెక్షన్ 5(1)(బి) క్రింద పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లోన్ పూల్ అసైన్ చేయబడిన (క్రింద పేర్కొన్న లోన్లతో సహా) అంతర్లీనతో కలిపి దానిపై క్రెడిట్ చేయబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్‌తో పాటు అన్నీ హక్కులు, టైటిల్ మరియు దానిపై వడ్డీ జెఎంఎఫ్ ఎఆర్‌సి (జెఎం)కి అనుకూలంగా అనుసరించి తేది 29 మార్చి, 2023 నాటి డీడ్ అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ("అసైన్‌మెంట్ అగ్రిమెంట్") అనుసరించి (ఇక్కడ అసైనీగా సూచిస్తారు) జెఎంఎఫ్ఎఆర్‌సి-అరణ్య-ట్రస్ట్ యొక్క ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తుంది. అసైన్‌మెంట్/సర్వీస్ అగ్రిమెంట్ ప్రకారం అన్ని కార్యాచరణ మరియు విధానాల ప్రక్రియలను సులభతరం చేయడానికి సర్వీస్ ప్రొవైడర్/కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహరించడానికి పిసిహెచ్ఎఫ్ఎల్‌కి అధికారం ఉందని మరియు నియమించబడిందని తెలియజేయడం.
**సర్ఫేసీ యాక్ట్, 2002** క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా ఇక్కడ క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ని రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉందో అక్కడే", "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే"** ప్రాతిపదికన భౌతిక స్వాధీనంచేసుకొన్న చేసుకోవడం జరిగినది. స్థిరాస్తి కొనుగోలు కొరకు దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి :

| లోన్ కోడ్/శాఖ/రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | ఆస్తి చిరునామా- ఫైనల్ | రిజర్వు ధర | బయానా మొత్తం (ఇఎండి)(10 శాతం ఆర్‌పి) | బకాయి మొత్తం (06.05.2025) |
|---|---|---|---|---|---|
| లోన్ కోడ్ నెం: 11500001711 సంగారెడ్డి (బ్రాంచ్), రవి లింగరాజప్ప (రుణగ్రహీత), శ్వేత ఏజె (సహ-రుణగ్రహీత 1) | తేదీ: 24-04-2018, రూ.42,78,608/-, (రూ.నలభై రెండు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల ఎనిమిది మాత్రమే) | డి. నెం.4-413 దగ్గర, ఫ్లాట్ నెం.146, ఎఫ్.సి.కాలనీ, వాటర్ ట్యాంక్ దగ్గర, రమణయ్యపేట గ్రామం & పంచాయితీ, కాకినాడ మండలం, తూ.గో.జి. తూర్పుగోదావరి-533201 పరిధిలోని విస్తీర్ణపు ఆస్తి కలిగియున్న మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం వైపు: 33 వెడల్పు రోడ్డు, దక్షిణంవైపు: ఫ్లాట్ నెం:145 స్థలం, తూర్పు: లేఅవుట్ ప్రకారం రోడ్డు కానీ వాస్తవంగా ఆక్రమించబడినది, పడమర: ఫ్లాట్ నెం: 144. | రూ. 66,20,000/- (రూ. అరవై ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే)ల | రూ. 6,62,000/-, (రూ. ఆరు లక్షల అరవై రెండు వేలు మాత్రమే) | రూ. 1,12,35,236/- (రూ. ఒక కోటి పన్నెండు లక్షల ముప్పై ఐదు వేల రెండు వందల ముప్పై ఆరు మాత్రమే) |
| లోన్ కోడ్ నెం: 06600002726, రాజమండ్రి (బ్రాంచ్), పద్మ కుమార్ బత్తా (రుణగ్రహీత), డిఎన్ఎస్ ప్రియదర్శిని చీర్ల (సహ-రుణగ్రహీత 1) | తేదీ: 30-04-2021, రూ.33,43,951/- (రూ. ముప్పైమూడు లక్షల నలభై మూడు వేల తొమ్మిది వందల యాభై ఒకటి మాత్రమే) | ఫ్లాట్ నెం: 26, 27, 28, ఎస్ఎస్ వెంచర్స్ ఫేజ్-5, తిమ్మాపురం (గ్రా), విర్క్ ట్రస్ట్ హాస్పిటల్ దగ్గర, ద్వారక తిరుమల మండలం, ద్వారక తిరుమల, పశ్చిమ గోదావరి ఆంధ్రప్రదేశ్-534426 పరిధిలోని విస్తీర్ణపు ఆస్తి కలిగియున్న మొత్తం భాగం. సరిహద్దులు ఉత్తరం: ఫ్లాట్ నెం.28, దక్షిణం: ఫ్లాట్ నెం.25, తూర్పు: రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.: 11 (పి), 12,13. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం:28, దక్షిణం: ఫ్లాట్ నెం.25, తూర్పు: రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం: 1(పి), 12,13 | రూ. 28,10,000/- (రూ. ఇరవై ఎనిమిది లక్షల పది వేలు మాత్రమే) | రూ. 2,81,000/-, (రూ. రెండు లక్షల ఎనభై ఒక్క వేలు మాత్రమే) | రూ. 52,54,814/-, (రూ. యాభై రెండు లక్షల యాభై నాలుగు వేల ఎనిమిది వందల పద్నాలుగు మాత్రమే) |
| లోన్ కోడ్ నెం: 06600002621, రాజమండ్రి (బ్రాంచ్), రాజేష్ ఈగల (రుణగ్రహీత), వాసవీ దేవి ఈగల (సహ-రుణగ్రహీత 1) | తేదీ: 14-06-2021, రూ. 30,36,638/- (రూ. ముప్పై లక్షల ముప్పై ఆరువేల ఆరు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) | ఫ్లాట్ నెం.01, ఎస్ఎస్ వెంచర్స్ ఫేజ్-5, తిమ్మపురా గ్రామం, విర్క్ ట్రస్ట్ హాస్పిటల్ దగ్గర, ద్వారక తిరుమల మండలం, ద్వారక తిరుమల పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534426 పరిధిలోని విస్తీర్ణపు ఆస్తి కలిగియున్న మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.2, దక్షిణం: ఇతరుల స్థలం, తూర్పు: రోడ్డు, పడమర: ఆలయ స్థలం. | రూ. 24,90,000/- (రూ. ఇరవై నాలుగు లక్షల తొంభై వేలు మాత్రమే) | రూ. 2,49,000/-, (రూ. రెండు లక్షల నలభై తొమ్మిది వేలు మాత్రమే) | రూ. 56,51,174/-, (రూ. యాభై ఆరు లక్షల యాభై ఒక వేల నూట డెబ్బై నాలుగు మాత్రమే) |
| లోన్ కోడ్ నెం: 06600002463, రాజమండ్రి (బ్రాంచ్), లలిత చొల్లంగి (రుణగ్రహీత), వెరికట రమణ మూర్తి చొల్లంగి (సహ-రుణగ్రహీత 1) | తేదీ: 22-11-2021, రూ. 37,96,295/- (రూ. ముప్పై ఏడు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల తొంభై ఐదు మాత్రమే) | డి.నెం.16-03-3/2, సర్వే నెం.30/ భాగం, శ్రీ రామ్ నగర్, పేపర్ మిల్లు దగ్గర, రాజమండ్రి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533103 పరిధిలోని విస్తీర్ణపు ఆస్తి కలిగియున్న మొత్తం భాగం. | రూ. 53,20,000/- (రూ. యాభై మూడు లక్షల ఇరవై వేలు మాత్రమే) | రూ. 5,32,000/- (రూ. ఐదు లక్షల ముప్పై రెండు వేలు మాత్రమే) | రూ. 40,09,383/-, (రూ. నలభై లక్షల తొమ్మిది వేల మూడు వందల ఎనభై మూడు మాత్రమే) |
| రుణం కోడ్ నెం.: 06600002611, రాజమండ్రి (బ్రాంచ్), అశోక్ కుమార్ రావాడ (రుణగ్రహీత), పూర్ణిమ రావాడ (సహ-రుణగ్రహీత 1) | తేదీ: 19-11-2019, రూ.3,01,107/-(రూ. మూడు లక్షల వెయ్యి నూట ఏడు మాత్రమే) | ఫ్లాట్ నెం.508, నాల్గవ అంతస్తు, బ్లాక్-డి, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సొసైటీ, శ్రీరామ్ పురం, దేవాన్ చెరువు, రాజమండ్రి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533296 పరిధిలోని విస్తీర్ణపు ఆస్తి కలిగియున్న మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.506, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. | రూ. 13,60,000/- (రూ.పదమూడు లక్షల అరవై వేలు మాత్రమే) | రూ. 1,36,000/- (రూ. లక్ష ముప్పై ఆరు వేలు మాత్రమే) | రూ. 7,36,341/- (రూ. ఏడు లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల నలభై ఒకటి మాత్రమే) |
| లోన్ కోడ్ నెం: 02400005352, విజయవాడ (బ్రాంచ్), శ్రీకాంత్ ఇంటిమేషనల్ (రుణగ్రహీత) నెరెళ్ల హేమంత్ నాగకుమార్ (సహ-రుణగ్రహీత 1) నెరెళ్ల వెంకట రుక్మిణి సుజాత (సహ-రుణగ్రహీత 2) నెరెళ్ల వెంకట రామమోహన్ రావు (హామీదారు) | తేదీ: 30-04-2021, రూ.1,12,64,309/- (రూ. కోటి పన్నెండు లక్షల అరవై నాలుగు వేల మూడు వందల తొమ్మిది మాత్రమే) | డి.నెం.8-7-29/50, ఫ్లాట్ నెం.50, రోడ్ నెం.3, సబ్ స్టేషన్ దగ్గర, ఏపి ఇండస్ట్రియల్ ఎస్టేట్, వార్డ్ నెం.16, పాలూరు-పాలకొల్లు రోడ్, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534201 పరిధిలోని విస్తీర్ణపు ఆస్తి కలిగియున్న మొత్తం భాగం. | రూ. 2,37 80,000/- (రూ. రెండు కోట్ల ముప్పై ఏడు లక్షల ఎనభై వేలు మాత్రమే) | రూ. 23,78,000/-, (రూ. ఇరవై మూడు లక్షల డెబ్బై ఎనిమిది వేలు మాత్రమే) | రూ. 2,32,60,805/- (రూ. రెండు కోట్ల ముప్పై రెండు లక్షల అరవై వేల ఎనిమిది వందల ఐదు మాత్రమే) |
| లోన్ కోడ్ నెం: 06600002283, రాజమండ్రి (బ్రాంచ్), పరమేశ్వర దుర్గా ప్రసాద్ తిప్ప (రుణగ్రహీత), స్నేహ లత కొల్లాటి (సహ-రుణగ్రహీత 1) | తేదీ: 30-04-2021, రూ.39,55,826/- (రూ. ముప్పైతొమ్మిది లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై ఆరు మాత్రమే) | ఆస్తి వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం మండలం, నర్సాపురం మునిసిపల్ ఏరియా, పాత వార్డ్ నెం.14, ప్రస్తుత వార్డ్ నెం.24, రుస్తుంబాద, ఆర్.ఎస్.నెం.575/1లోని 468.8 చ.గ.లు మరియు దానిపై నిర్మాణం డి.నెం.17-1-171లోని విస్తీర్ణపు ఆస్తి కలిగియున్న మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఐటెమ్ నెం.1 కొనంసరిహద్దులు: 44.5చ.గ.ల విస్తీర్ణం కలిగినస్థలం: తూర్పు: 2వ ఐటం స్థలం, పడమర: బొల్లం సత్యనారాయణకు చెందిన స్థలం, దక్షిణం: తిప్పా వెంకట సత్యనారాయణకు చెందిన స్థలం, ఉత్తరం: కొప్పినీడి రత్తయ్యకు చెందిన స్థలం. 404.4చ.గ.లు కలిగిన ఐటం నెం.2 స్థలం సరిహద్దులు: తూర్పు: 3వ ఐటం ఉమ్మడి మార్గం, పడమర: 1వ ఐటం కొంత విస్తీర్ణం మరియు కొప్పినీడి రత్తయ్యకు చెందిన స్థలం, దక్షిణం:తిప్పా వెంకటసత్యనారాయణకు చెందిన స్థలం, ఉత్తరం: మల్లాడి వీరరాజుకు చెందిన స్థలం, ఐటం నెం.3 సరిహద్దులు: 20.6 చ.గ.లు కలిగిన ఉమ్మడి మార్గం స్థలం: తూర్పు: గుబ్బల నాగ వెంకట భూషణంకు చెందిన స్థలం కొంత విస్తీర్ణంలో మరియు చల్లా సూర్య చంద్రగంగా భవాని కి చెందిన స్థలం కొంత విస్తీర్ణంలో, పడమర: 2వ ఐటం స్థలం, దక్షిణం: తిప్పా వెంకట సత్యనారాయణ కు చెందిన స్థలం, ఉత్తరం: పాసేజ్ వే. పైన పేర్కొన్న మూడు ఐటంల మొత్తం 468.8 చదరపు గజాలు. | రూ. 39,50,000/- (రూ. ముప్పై తొమ్మిది లక్షల యాభై వేలు మాత్రమే) | రూ. 3,95,000/-, (రూ. మూడు లక్షల తొంభై ఐదు వేలు మాత్రమే) | రూ. 66,49,087/-, (రూ. అరవై ఆరు లక్షల నలభై తొమ్మిది వేల ఎనభై ఏడు మాత్రమే) |
| లోన్ కోడ్ నెం: 06600002645, రాజమండ్రి (బ్రాంచ్), రామ కృష్ణరాజు వేగిరాజు (రుణగ్రహీత), నాగ వల్లి వేగిరాజు (సహ-రుణగ్రహీత 1) | తేదీ: 22-12-2023, రూ.11,53,008/- (రూ. పదకొండు లక్షల యాభై మూడు వేల ఎనిమిది మాత్రమే) | ఫ్లాట్ నెం.12, ఎస్ఎస్ వెంచర్స్ ఫేజ్-5, తిమ్మపురా గ్రామం, విర్క్ ట్రస్ట్ హాస్పిటల్ దగ్గర, ద్వారకా తిరుమల మండలం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్: 534426 పరిధిలోని విస్తీర్ణపు ఆస్తి కలిగియున్న మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తర ఫ్లాట్ నెం:11, దక్షిణం: ఫ్లాట్ నెం: 13, తూర్పు: ఫ్లాట్ నెం:27, పడమర: రోడ్డు. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.11, దక్షిణం: ఫ్లాట్ నెం.13, తూర్పు: ఫ్లాట్ నెం.27, పడమర: రోడ్డు. | రూ. 10,40,000/- (రూ. పది లక్షల నలభై వేలు మాత్రమే) | రూ. 1,04,000/-, (రూ. లక్ష నాలుగు వేలు మాత్రమే) | రూ. 14,83,274/-, (రూ. పద్నాలుగు లక్షల ఎనభై మూడు వేల రెండు వందల డెబ్బై నాలుగు మాత్రమే) |

**ఇ-వేలం తేది: 31.05.2025, ఉ॥11.00గం.ల నుండి మ॥1.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో).**
**బిడ్ సమర్పణకు చివరి తేది : 30.05.2025, సా॥ 4.00గం.లకు ముందు.**
అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి అమ్మకం కొరకు అందించబడిన లింక్ https://www.jmfinancialarc.com/Home/Assetsforsale లేదా https://www.bankauction.in ని చూడండి.
**రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సర్ఫేసీ యాక్ట్ క్రింద చట్టపరమైన 15 రోజుల అమ్మకం నోటీసు**
పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారు సెక్షన్ 13(2) నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని వేలం తేదీకి ముందు వరకు వర్తించే వడ్డీతో పూర్తిగా చెల్లించాలని గమనించగలరు, విఫలమైతే ఏ ఆస్తిని వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏవైనా ఉంటే, రుణగ్రహీత/హామీదారుల నుండి వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందబడుతుంది.
**తేది: 16 మే, 2025, ప్రదేశం: తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్** సం/- (అధీకృత అధికారి), (అరణ్య-ట్రస్ట్)